## మాజీ ఏఎంసీ చైర్మన్‌కు మాజీ మంత్రి సబితారెడ్డి పరామర్శ

**నందిగామ, ఆగస్టు 5, ప్రభాతవార్త** షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డిని సోమవారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. నారాయణరెడ్డి తల్లి తిరుమలమ్మ మృతి చెందారనే సమాచారం తెలిసిన ఆమె నందిగామకు వచ్చి నారాయణరెడ్డి కుటుంబీకులను పరామర్శించారు. మాజీ మంత్రి వెంట ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ సర్పంచ్ నీలమ్మ పలువురు రాజకీయ ప్రముఖులు ఉన్నారు.



నందిగామలో నారాయణరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి తదితరులు

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## శామీర్‌పేటలో స్వచ్ఛదనం-పచ్చదనంపై అవగాహన ర్యాలీ



**శామీర్‌పేట, ఆగస్టు 5, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి ఆ తరువాత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సోమవారం శామీర్‌పేట గ్రామపంచాయతీ వద్ద మండల స్పెషల్ ఆఫీసర్ సైదులు ర్యాలీని ప్రారంభించారు. ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగ ఉంచు కోవాలని, వీధి కుక్కల నివారణకు, చెత్తను వేరు చేయటం, మొక్కలు నాటటం వంటి వాటిపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సైదులు, ఎంపిడిఓ మమతబాయి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, కార్యదర్శి మౌనిక, పలువురు మహిళలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులకు శంఖుస్థాపనలు చేస్తున్న స్పీకర్, మంత్రి, ఎమ్మెల్యే

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**పెద్దేముల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ అసెంబ్లి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం మన్‌సాన్‌పల్లిలో వికారాబాద్ నుంచి తాండూరు వరకు రూ.48,80 కోట్లతో చేపట్టనున్న రోడ్డు పనులకు స్పీకర్‌గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, డిఎల్‌డిఏ మాజీచైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి, మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్, కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, సాయిని శ్రీనివా స్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీగానే పూడూర్‌ను కొనసాగించాలి



**మేడ్చల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయవద్దని కోరుతూ ఆ గ్రామ నాయకులు సోమ వారం అడిషనల్ కలెక్టర్ విజేందర్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామీణ నేపద్యం కలిగి ఉన్న పూడూర్ గ్రామంలో అత్యదికంగా పేద, మధ్య తరగతి ప్రజలు జీవిస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో కలిపితే పెరిగే పన్నుల భారం మోసె స్థితి ప్రజలకు లేదని తెలిపారు. ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా ఏకపక్ష నిర్ణయంతో మున్సిపాలీటీలో విలీనం చేయడాన్ని విరమించుకుని గ్రామ పంచాయతీగానె కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్, అనంత్‌రెడ్డి, కుమార్ యాదవ్, వెంకటేష్, సుగుణ మ్మ, శేఖ ర్‌రెడ్డి, రఘు, జనార్ధన్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారూ.. న్యాయం చేయాలి

### -కలెక్టరేట్‌లో ఏన్కేపల్లి గ్రామస్తులు మొర



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎన్కేపల్లి గ్రామస్తులు

**చేవెళ్ళ,ఆగస్టు 5, ప్రభాతవార్త** మొయినాబాద్ మండలం ఏన్కేపల్లి గ్రామంలో సుమారు 50 కుటుంబాలు చిట్టమిల్ల పుల్లారెడ్డి,యెన్నం జంగారెడ్డి,మనోహ ర్‌రెడ్డి,క్రిష్ణాకుమార్‌రెడ్డిల వద్ద సుమారు 100 నుండి 250 గజాల చోప్పుల నోటరితో కోనుగోలు చేశామని, ధరణీలో విక్రయం దారుల పేర్లు రావడంతో తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక్‌కు ఏన్కేపల్లి గ్రామస్తులు మొర పెట్టుకున్నారు. 1983 నుండి 1985 మద్య కాలంలో కోనుగోలు చేసి ఇండ్లను సైతం నిర్మించుకున్నామని,25 సంవత్సరాలుగా నిర్మించుకున్న ఇంట్లోనే నివాసం కూడ ఉంటున్నామన్నారు. తమ కాలనీకి ఇంటి నంబర్‌లు, కరెంట్ మీటర్‌లు, డ్రేనెజీ, రోడ్లు మరియు నల్లా కనెక్షన్‌లు కూడ ఉన్నాయని, తాము ప్రభుత్వంకు ట్యాక్స్ కూడ చెల్లిస్తున్నామన్నారు. తాము సంవత్సారాల తరబడి ఇండ్లు నిరించుకుని ఉంటున్న ఇండ్ల స్థలం సర్వేనంబర్ ధరణీలో తమకు నోటరి ద్వారా విృయించిన వారి పేర్లు రావడంతో తమను ఇబ్బందులకు గురిచేస్తు తమపై దౌర్జన్యం చేస్తున్నారని పర్యాదు చేశారు. సర్వేనంబర్ 196,194లో ధరణీ ఫోర్టర్‌లో పుల్లారెడ్డి,జంగారెడ్డిలు వారి అనుచరులు మా ఇండ్లపై దాడులు చేస్తున్నారని, తమపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



శ్రావణ మాసం తొలి రోజైన సోమవారం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబికా మల్లికార్జునస్వామిని దర్శించుకుని, పూజలు చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, శ్రీశైలం అలయం వద్ద ఈఓ పెద్దిరాజు, అధికారులు యాదయ్యకు స్వాగతం పలికి పూల మాలలతో సత్కరించిన దృశ్యం.
(చేవెళ్ల-ప్రభాతవార్త)

# పోలీసుల తీరుపై ఆగ్రహం

### ఠాణాలో మహిళపై ఖాకీల దాష్టీకం
### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఫైర్
### షాద్‌నగర్ పోలీస్ తీరుపై ఆర్ఎస్ ప్రవీణ్ మండిపాటు



ఆసుపత్రిలో బాధిత మహిళ సునీతను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నేతలు

**షాద్‌నగర్, ఆగస్టు 5, (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఓ కర్కశ పాలన అని... రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో కాకీలు చేలరేగిపోతున్నారనడానికి నిదర్శంగా షాద్‌నగర్ పోలీసులు వ్యవహరించిన తీరు నిలుస్తుందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పాలన, పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆడ కూతురు అని చూడకుండా అవమానకరంగా కొట్టారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని హారిజన వాడకు చెందిన సునీత అనే మహిళపై పోలీసులు దొంగతనం కేసులో విచక్షణ రహితంగా చిత్రహింసలకు గురిచేశారన్న ఆరోపణలతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని సోమవారం బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు పరామర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్‌రెడ్డి, సురభివాణి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎంపీ మంద జగన్నాథ్, స్థానిక మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తదితర బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాసుపత్రికి చేరుకొని బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించారు. బాధితురాలి వేదనను చూసి చలించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి తక్షణ సహాయంగా రూ.1లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బీఆర్ఎస్ శ్రేణులకు బాధితురాలు సునీత పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాంరెడ్డి, మరో 5 మంది పోలీసు కానిస్టేబుల్స్ వ్యవహరించిన తీరును వివరించి కన్నీరుపెట్టుకున్నారు. అనంతరం రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆసుపత్రి వద్ద స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ఒక మహిళ అని కూడా చూడాకుండా పోలీసులు చాలా కర్కశంగా వ్యవహరించి చిత్రహింసలకు గురిచేశారని ఆమె మండిపడ్డారు. రాత్రి సమయాల్లో ఆడవారిని విచారించకూడదన్న విషయం పోలీసులకు తెలియద అని ఆమె ప్రశ్నించారు. ఆడ పిల్లను మగ పోలీసులు ఇలా విచారణ పేరుతో చిత్రహింసలకు గురి చేయడం సబబు కాదని, ఇది సభ్య సమాజం తలదించుకునే చర్య అని ఆమె ఖండించారు. సీఐ రాంరెడ్డిపై పోలీసులు కంటితుడుపు చర్యలు తీసుకున్నారని, మిగతా 5గురిపై ఎందుకు ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అత్యాచారాలు, అఘాయిత్యాలు, మనభంగాలు ఎక్కువైపోయాయని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉన్నపుడు మరియమ్మ అనే మహిళను చిత్రహింసలకు గురి చేస్తే సదరు పోలీస్‌స్టేషన్ ఎస్సైతో పాటు సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలగించడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ చేజారిపోయిందని, ఈ సంఘటనపై నివేదిక అందించటానికి స్థానిక ఏసీపీకి ఇంకా ఎంత సమయం పడుతుందని ఆమె మీడియాతో ప్రశ్నించారు. అదేవిధంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అండతోనే పోలీసులు ఇలా పొగరెక్కి ప్రవర్తిస్తున్నారని ఆయన విమర్శించారు. బాధితురాలు సునిత తను పడ్డా వేదనను వివరిస్తుంటే చాలా బాధవేస్తుందన్నారు. సీఐ రాంరెడ్డికి బాధితురాలు నమస్తే పెడితే బాధితురాలిని గుండెలపై బూటు కాలతో తన్నిన సీఐ తీరు గర్హనీయమని ఆయన వాపోయారు. మహిళలు అంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గౌరవం లేదని, వారి ప్రభుత్వానికి ఇలాంటివి సర్వసాధారణమైపోయాయని ఆయన ఆరోపించారు. సాయంత్రం ఆరు తరువాత ఆడపిల్లలను పోలీస్‌స్టేషన్లో విచారణకు తీసుకోకూడదన్న విషయం పోలీసులకు తెలియాదా పోలీసు కమీషనర్, డీసీపీ, ఏసీపీలు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. విచారణ సమయంలో ఉండాల్సిన మహిళ పోలీసులు ఏమయ్యారని ఆయన ప్రశ్నించారు. వేల కోట్ల కుంభకోణం చేసిన వారిని ఇలా ఇంటరాగేషన్ చేసి కొడతారా అని ఆయన మీడియా ద్వారాప్రశ్నించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తదితర బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో అమాయకులు బలైపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసలు జరిగిన సంఘటన ఏమిటి? ఎలాంటి సెక్షన్లు పెట్టాలి అనే వాటిని పక్కన పెట్టి నాన్‌బెయిలబుల్ కేసులు లక్ష్యంగా తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని వీటిపై దృష్టి సారించాలని అన్నారు. దళిత మహిళ సునీత విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు బాధకరమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### ఇళ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి
### మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి

**శామీర్‌పేట, ఆగస్టు 5, ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, ఇళ్లను,పరిసరాలను పరిశుభ్రంగ ఉంచాలని, ప్రజలను చైతన్యం చేయాలని, విద్యార్థులు కష్టపడి చదవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి సూచించారు. సోమవారం ఉదయం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి ఆయన పూలమాల వేశారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని స్కూల్ ప్రాంగణంలో మొక్కలను నాటి విద్యార్థుల ర్యాలీని ఎమ్మెల్యే మల్లారెడ్డి, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగ మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఈ నెల 5నుంచి 9వ తేదీ వరకు జరుగుతుందని అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలన్నారు. ఇళ్లతో పాటు పరిసరాలను కూడ పరిశుభ్రంగ ఉంచుకుంటేనే అందరు ఆరోగ్యంగ ఉంటారని అన్నారు. తాను పాలు అమ్మినా, పూలు అమ్మినా కష్టపడి చదువుకుని పైకి వచ్చినట్లు విద్యార్థులు కూడ కష్టపడి చదవాలని, ఉన్నత చదువులు చదివి గొప్పవారు కావాలని, ప్రపంచంలోనే గొప్పవారు అవుతారని విద్యార్థులకు ఎమ్మెల్యే మల్లారెడ్డి విద్యార్థులకు సూచించారు. ఇంగ్లీష్ మాట్లాడగలగుతారని, కష్టపడి చదవాలని గొప్పవారు కావాలని కోరుకుంటున్నట్లు విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ప్రతి రోజు కష్టపడి చదవాలని, ఆటలు ఆడాలని, చదువుకోవాలని ఆయన సూచిం చారు. మున్సిపల్ కమిషనర్ ఆర్ వెంకటగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని అందరు పాల్గొని విజయవంతం చేయటానికి మొదటి రోజున వెయ్యిమం దితో ర్యాలీని విద్యార్థులతో పాటు అందరు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగ జరుపుకున్నామన్నారు. మున్సిపల్ ప్రజాప్రతినిధులతో పాటు విద్య, వైద్య, శిశు సంక్షేమ, పశువైద్య, పురపాలక,పారిశుద్యం, వాటర్‌సప్ల యి, ఆశవర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, మున్సిపల్ మెప్మా, పురపాలక సిబ్బంది, లైవ్ శాఖల వారి భాగస్వామ్యంతో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని ఈ నెల 5నుంచి 9వ తేదీ వరకు



ర్యాలీని ప్రారంభించిన మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి,పాల్గొన్న చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, కమిషనర్ వెంకటగోపాల్, కౌన్సిలర్లు

నిర్వహించటం జరుగుతుందని, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, కాలనీల వారు, మహిళలు పాల్గొనటం జరుగుతుందన్నారు. వార్డులలో రోజువారీగ జరిగే కార్య క్రమంలో వారితో పాటు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని అన్నారు. వార్డులలో ఉన్న కుక్కల బెడద సమస్యను కూడ పరిష్కరించుకోవటానికి ప్రణాళికలు రూపొందించుకోవటం జరుగు తుందన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండ ఉండటానికి ముందస్తుగా పరిశుభ్రత, పారిశుద్యం కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందని అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగ ప్రతి ఇంటికి ఆరు మొక్కలను పంపిణీ చేసి నాటటం జరుగుతుందన్నారు. వార్డులలో ఖాళీ స్థలాల్లోనూ మొక్కలు నాటేందుక ఏర్పాట్లు చేశామన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కమిషన్ వెంకటగోపాల్ దన్యవాదాలు తెలిపారు. ప్రతి రోజు వార్డుల వారీగ కార్యక్రమాలు ఉంటా యని అందరు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, కమిషనర్ వెంకటగోపాల్, కౌన్సిలర్లు బి.రాజుయాదవ్, జి.లక్ష్మీకృష్ణారెడ్డి, ఎస్.రజిని వేణుగోపాల్‌రెడ్డి, ఆర్.పూజభరత్‌సింగ్, సురేశ్, నర్సింగ్‌రావు, ఇ.ఉమ శ్రీనివాస్, యాదమ్మనర్సింగ్‌రావు, ఎంఇఓ వసంత కుమారి, మేనేజర్ శ్రవణ్‌కుమార్, డిఇ సునిత, అధికారులు, సిబ్బంది, పలువురు ఉపాధ్యా యులు, పలువురు కౌన్సిలర్లు,కోఆప్షన్‌సభ్యులు, విద్యార్థులు, ఆశవర్కర్లు, మెప్మాసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, తదితరులు

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5, ప్రభాతవార్త** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యాప్తంగ ప్రజలు కలెక్టరేట్‌కు విచ్చేసి ప్రజావాణిలో తమ సమస్యల పరిష్కారం కోసం 108 ధరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణితో పాటు రాష్ట్ర స్థాయిలోనూ వచ్చిన ప్రజావాణి ధరఖాస్తులను కూడ క్షుణ్ణంగ పరిశీలించి పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను కూడ పరిశీలించి పరిష్కరించాలన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కారం కానివి ఉంటే ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉంటే అటువంటి ధరఖాస్తులను ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం జిల్లా నుంచి పెద్ద ఎత్తున జనాలు కలెక్టరేట్‌కు విచ్చేసి ప్రజావాణిలో ధరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గౌతమ్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పాల్గొని ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. దీనిలో వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను మున్సిపాల్టీ చేయండి



మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ఆందోళన వ్యక్తం చేసిన మేడ్చల్ నియోజకవర్గ ఘట్‌కేసర్, కీసర మండలాల బిజెపి నాయకుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5, ప్రభాతవార్త**

మున్సిపాల్టీల్లో విలీనం చేయగా మిగిలిన గ్రామాలను మున్సిపాల్టీల్లో కలపాలని, లేదా యధావిధిగా గ్రామపంచాయతీలుగా ఉంచాలని, ఇతర జిల్లాలకు గ్రామాలను చేరిస్తే సహించేది లేదని మేడ్చల్ నియోజకవర్గ బిజెపి నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, ఎస్.వెంకట్‌రెడ్డిలు స్పష్టం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు బిజెపి నాయకులు విచ్చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ఓఆర్ఆర్ లోపల, బయట సమీపంగ ఉన్న గ్రామాలను మున్సిపాల్టీల్లో విలీనం చేస్తున్నారని, మిగతా గ్రామాలను ఇతర జిల్లాలో కలుపుతారని ప్రచారం జరుగుతుందని దీన్ని అడ్డుకుంటామని అన్నారు. మండలంలోని కొన్ని గ్రామాలను కలిసి మున్సిపాల్టీలు చేయాలని లేదా మున్సిపాల్టీలో జిహెచ్‌ఎంసిలోనైనా విలీనం చేయాలని వారు అన్నారు. తమ గ్రామాలను యాదాద్రి-భువనగిరి జిల్లాలోకి మారిస్తే సహించేది లేదని ప్రభుత్వం పునరాలోచించాలని వారు డిమాండ్ చేశారు. వారితో పాటు పలు గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.ఘట్‌కేసర్, కీసర మండలాల శివారు గ్రామాలకు అన్యాయం చేస్తే సహించేది లేదని పార్టీలకు అతీతంగ ఉద్యమం చేస్తామని వారు అన్నారు.

## మహిళలకు ఉచితంగా 30 కుట్టుమిషన్లు పంపిణీ

**శామీర్‌పేట, ఆగస్టు 5, ప్రభాతవార్త** లక్ష్మాపూర్ గ్రామంలో మహిళలకు 30కుట్టుమిషన్లు ఉచితంగ దాత క్యాతం మధుకృష్ణ అందజేశారు. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో మాజీ సర్పంచు క్యాతం కృష్ణమూర్తి జ్ఞాపకార్థం వారి కుమారుడు దాత క్యాతం మధుకృష్ణ కుట్టుమిషన్లు మహిళలకు అందజేశారు. డ్వాక్రా భవనంలో కుట్టు శిక్షణ నేర్చుకున్న వారికి కుట్టుమిషన్లు ఆయన అందజేశారు. కుట్టుమిషన్ల ద్వారా జీవనోపాధి పొంది ఆర్థికంగ ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వత్సలదేవి, పంచాయతీ కార్యదర్శి శోభారాణి, మాజీ సర్పంచు సింగం అంజనేయులు, మాజీ సర్పంచు కె.శ్యామల, నాయకులు పాల్గొన్నారు.

# అనుమతులు పొందిన ప్లాట్లు కబ్జా

### ధరణిలోనూ పేరు నమోదు చేసుకున్న నాయకుడు
### కలెక్టరేట్ వద్ద ఆందోళన..కలెక్టర్‌కు ఫిర్యాదు



మాట్లాడుతున్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్‌యాదవ్, బి.జైపాల్‌రెడ్డి, బాధితులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా పరిధిలోని గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీ పరిధిలోని సర్వేనెంబరు 650లోని శ్రీనివాసం లేఅవుట్ హెచ్ఎంపిడిఏ అనుమతులు పొంది ఉన్న ఈ ప్లాట్లను ఓ నాయకుడు కబ్జా చేసి డాక్యుమెంట్స్ సృష్టించి ఆ ప్లాట్ల భూములను ధరణిలోనూ తన పేరు నమోదు చేసుకున్నారని ఈ విషయంపై విచారణ జరిపి ప్లాట్ల బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను కలిసి బాధితులు కోరారు. సోమవారం ఈ విషయంపై జిల్లా కలెక్టరేట్ వద్ద బాధితులు,నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లో ప్రజావాణిలోనూ ఫిర్యాదు చేశామన్నారు. బాధితులకు మద్దతు పలికి టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ గుండ్లపోచంపల్లిలో సర్వేనెంబరు 650లో శ్రీనివాసం లేఅవుట్ హెచ్ఎండిఏ అనుమతులు పొందినప్పటికీ వీటిని మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి బామర్ది గుండ్లపోచంపల్లికి చెందిన ఎం.శ్రీనివాస్‌రెడ్డి కబ్జా చేయటంతో పాటు ధరణిలో పేరును నమోదు చేయించుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు ఫిర్యాదు చేసినట్లు చట్టరీత్య విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 650సర్వేనెంబరులో హెచ్ఎండిఏ నుంచి 15.38ఎకరాలలో శ్రీనివాసం లేఅవుట్‌లో ప్లాట్స్ 117నుంచి 147వరకు గల భూమి విస్తీర్ణం 7,382.98గజాలను హెచ్ఎండిఏ అనుమతులకు లోబడి మార్ట్‌గేజ్ చేయటం జరిగిందన్నారు. రోహిణి ఇన్ఫ్రాడవలపర్స్ ద్వారా ఎన్.సంజీవరెడ్డి, పి.నరోత్తంల నుంచి ప్లాట్లను తాము కొనుగోలు చేశామని, మాప్లాట్ల గురించి ఆరా తీయగా తాము కొనుగోలు చేసిన తరువాత లేఅవుట్‌ను అభివృద్ధి చేయకుండ ఆపివేసి అడిగితే అందుబాటులో లేకుండ తప్పించుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము ప్లాట్ల వద్దకు వెళ్లగా శ్రీనివాస్‌రెడ్డి మా ప్లాట్లను ఆక్రమించుకున్నారని, అధికారులను ప్రలోభపెట్టి ధరణిలోనూ తన పేరును నమోదు చేసుకున్నట్లు స్పష్టమైందని, శ్రీనివాస్‌రెడ్డిపై విచారణ జరిపి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని బాధితులు కలెక్టర్‌ను కోరారు. తమ ప్లాట్స్‌పై పూర్తి అధికారం కల్గి ఉన్నప్పటికీ ఏమి చేయలేని పరిస్థితి దాపురించిందని, విచారణ జరిపి న్యాయం చేయాలని బాధిత ప్లాట్స్ యజమానులు శివగౌడ్, మనోహర్‌రెడ్డిలు కోరారు. దీనిలో బాధితులకు మద్దతుగా స్థానిక కౌన్సిలర్,కాంగ్రెస్ అద్యక్షులు ఎస్.శ్రీనివాస్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు బి.జైపాల్‌రెడ్డి, పలువురు మురళిగౌడ్, హరిగోపాల్ నాయకులు పలువురు మద్దతు పలికారు.

## సికింద్రాబాద్ పిజి కాలేజీ ఎబివిపి నూతన కమిటీ



ఎబివిపి నూతన కాలేజీ కమిటీ బాధ్యతలు స్వీకరించిన నూతన కమిటీ సభ్యులు.

**బేగంపేట ఆగస్టు 5,ప్రభాతవార్త**

సికింద్రాబాద్ పీజీ కళాశాల ఏబీవీపీ నూతన కమిటీ ఎంపిక సోమవారం జరిగింది.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వ ర్యంలో ఉస్మానియా యూనివర్శిటీ పీజీ కళాశాల సికింద్రా బాద్ లో ఏబీవీపీ కళాశాల నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ ప్రముఖ్ రామకృష్ణ మాట్లాడుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎన్నో సవత్స రాల నుంచి అనేక విద్యార్థి ఉద్యమాలు,విద్యారంగ సమస్య లు,ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో ఏబీవీపీ ముందుంటుంద ని,అలాగే ఉద్యమ సమయంలో కూడా పీజీ కాలేజీ కేంద్రంగా అనేక ఉద్యమాలు జరిగాయని గుర్తు చేసారు.ఇప్పటికీ పీజీ కళాశాలలో ఎలాంటి సమస్య తలెత్తినా ఏ విద్యార్థికి సమస్య వచ్చినా ఏబీవీపీ ముందుండి పోరాడుతుందన్నారు.ఈ సంద ర్భంగా కళాశాల నూతన ప్రశిడెంట్ గా ఎంపికైన డి.విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ లో ప్రసిద్ధి గాంచినటువంటి యూనివర్సిటీ పీజీ కాలేజీ ప్రశిడెంట్ల ఎంపిక చేయడం హర్షనీయమన్నారు.నూతన కమిటీలో అవకాశం కల్పించిన ఏబీవీపీ శాఖకు ధన్యవాదాలు తెలియజేసారు.ఈ సందర్భంగా కళాశాల ప్రశిడెంట్‌గా విజయ్ (బీ కాం మూడవ సంవత్సరం),వైస్ ప్రశిడెంట్‌గా ఉదిత్ (బీ ఏ మూడవ సంవత్సరం),సెక్రటరీగా అభినయ్ (బీ కాం సెకండ్ ఇయర్)ల తో పాటు మరో 17మందిని కమిటీ గా ఎంపిక చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనాథ్,సికింద్రబాద్ జిల్లా కన్వీనర్ బాలకృష్ణ,ప్యారడైజ్ టౌన్ ప్రశిడెంట్ డాక్టర్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ జానపద కళల పరిరక్షణ త్యాగరాయ గానసభ లక్ష్యం

**-గానసభ అధ్యక్షుడు కళావిఎస్ జనార్దనమూర్తి**



కార్యక్రమంలో పాల్గొన్న గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి, చిత్రంలో గాయనీమణులు

**చిక్కడపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** సంప్రదాయ జానపద కళ లను పరిరక్షించడతో పాటు, కళాకారులను ప్రోత్సహించాలనే సం కల్పంతో త్యాగరాయ గానసభను ఉచితంగా ఇస్తున్నట్లు గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అన్నారు. సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ నిర్వహణలో గుండవరపు హన్మంతరావు కళావేదికలో 'తెలుగు జానపద శాస్త్రీయ కళల వేదిక-నిత్య వేడుక' శీర్షికన సంగీత నృత్యగురువు బికె.దుర్గా బృందంచే కర్ణాటక సంగీత గానగోష్ఠి జరిగింది. త్యాగరాజ, అన్నమయ్య కీర్తనలు మధురంగా గానం చేశారు. కార్యక్రమంలో శాస్త్రి, అపర్ణ, మల్లాది ఉష, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పెట్టుబడులు రావడం ఖాయం

**-సిఎంను కలిసిన కొప్పుల శ్రీకాంత్‌రెడ్డి**

**చిక్కడపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో భాగంగా పెట్టుబడులే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన ఈ ప్రాంతానికి భారీగా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని ముషీ రాబాద్ అసింబ్లీ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నేత కొప్పుల సత్యనారాయణ తనయుడు కొప్పుల శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం అమెరికాలో పర్యటిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన నేడు కలిసి సత్కరించారు. 10 రోజుల పర్యటనలో భాగంగా అమెరికా వెళ్లిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రాంతా నికి భారీగా పెట్టుబడులు రావడం ఖాయమని, గతంలో దావోస్ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి రూ.40,232కోట్ల పెట్టుబడుల ను ఆకర్షించిందని అన్నారు.

## స్వచ్ఛదనం -పచ్చదనం విజయవంతం చేయాలి

**-అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**



కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 5,ప్రభాతవార్త:**

స్వచ్ఛధనం పచ్ఛధనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములై విజయవంతం చేయాలని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఈమేరకు సోమవారం కాచిగూడ గవర్నమెం ట్ జూనియర్ కాలేజీలో మొదటిరోజు వ్యర్థాలు తొలగింపు స్వచ్ఛ ధనం -పచ్ఛధనం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి, కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్‌తలతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ప్రతి ఒక్కరూ ఈకార్యక్రమంలో భాగ స్వాములై విజయవంతం చేయాలని కలెక్టర్ ,ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అలాగే స్కూల్‌ను సందర్శించి అక్కడ ఉన్నటువంటి సమస్యలు ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్నారు. స్కూళ్లలో మౌలిక సమస్యలు, జీరోబిల్ , స్వీపర్ ,వాచ్‌మెన్ తదితర వాటికోసం ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో కలెక్ట ర్ సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్, అసిస్టెంట్ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ హేమలత, ఎమ్మార్వో హిమాయత్‌నగర్ సంధ్యా రాణి, డిప్యూటీ ఎడ్యూకేషన్ ఆఫీసర్ విజయలక్ష్మీ, యుసిడి అధి కారి రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో శివలింగానికి పాలాభిషేకం



శివాలయంలో అభిషేకం చేస్తున్న భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

**బేగంబజార్,ఆగస్టు 5ప్రభాతవార్త:** శ్రావణ మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని పబ్లిక్ గార్డెన్‌లోనిశివాలయంలో శివలింగానికి పాలాబిషేకం,కుంకమార్చన తదితర పూజలను తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులుఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త చేశారు.ఈకార్యక్రమంలో మహిళా మోర్చ అధ్యక్షురాలు రంజనీ శ్రీరామోజ్,సుశీల్‌మహారాజ్,రమణ్‌దీప్‌రావు,సాయినాథ్,దుర్గశర్మ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరుల చైతన్యాన్ని ప్రదర్శిస్తాం

**-సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర**



రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తున్న సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర

**గచ్చిబౌలి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా సగరుల రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శిస్తామ ని తెలంగాణ రాష్ట్ర సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. గచ్చిబౌలి అంజయ్యనగర్‌లోని సగర సంఘం రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సగర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు కీలక నిర్ణ యాలను తీర్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సగర మాట్లాడుతూ ధనబలం లేక చట్టసభల్లో అడుగు పెట్టడానికి అవకాశం లేని తమ జాతి భవిష్యత్తు రాజకీయా లను శాసించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపిటీసిలుగా, జెడ్‌పిటీసిలుగా, చైర్మన్లుగా, కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లుగా రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేసి మెజారిటీ స్థానాల్లో విజయం సాధించడం కోసం తమ ప్రయ త్నం కొనసాగిస్తామని అన్నారు. వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న సగరులు రాబోయే ఎన్నికలకు సంసిద్ధం కావాలని పిలు పునిచ్చారు. ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు సగరులకు మెజారిటీ స్థానాల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సగరులను విస్మరించే ఏ రాజకీయ పార్టీనైనా ఓడించడం కోసం తమ ప్రయత్నం ఉంటుందని, సగరులను గుర్తించి, అవకాశాలు కల్పించే రాజకీయ పార్టీలను ఆధరించడానికి సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది సగరులు రాజకీయంగా రాణించేందుకు త్వరలోనే రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో వేలాదిమందితో సగర చైతన్య సదస్సు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరి కిషన్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, కోశాధి కారి వడ్లకొండ కుమారస్వామి సగర, ముఖ్య సలహదారులు ఆంజనేయులు సగర, సగర ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ ఆస్కాని మారుతి సగర, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు మర్క సురేష్ సగర, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి సాయిగణేష్ సగర, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల శ్రవంతి సగర, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి సగర, కోశాధికారి జయమ్మ సగరలతో పాటు రాష్ట్ర పాలక మండలి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఉండాలి

**-స్పీకర్ ప్రసాద్ కుమార్**

**కంటోన్మెంట్,ఆగస్టు 5 ప్రభాతవార్త:** ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావ్ తెలిపారు. ఈస్ట్ మారేడ్‌పల్లి వెడ్డెర బస్తీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్వాహకులు దండుగుల వెంకట స్వామి, వడ్డెర మోహన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాలు, పలహార బండి ఊరేగింపు వేడుకలకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావ్ పూజ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాండియ సందీప్, వల్లెపు శివకుమార్ పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**పంజగుట్ట, ఆగస్టు 5 (ప్రభాతవార్త):**

ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు సోమవారం ఖైరతాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా సోమాజీగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస యాదవ్,తాసిల్దార్ నయీముద్దీన్ తో కలసి 40 మంది లబ్దిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే సంక్షేమ పథ కాలు ప్రజలకు అందుతాయని, ఏ ఒక్కరికీ అన్యాయం జరుగ కుండా పనులు జరుగుతున్నాయని ఆమె వ్యాఖ్యానించారు. అర్హులైన పేదవారు అందరికీ పథకాలు చేరతాయని, వాటిలో ఎలాంటి ఇబ్బంది ఉన్నా తమను సంప్రదించాలని ఆమె కోరా రు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## దేశాంతర నేరనియంత్రణా సూత్రాలు నగరంలో కూడా పాటించాలి

**-రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు**



**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** దేశాంతర నేర నియం త్రణకై చేపట్టే చర్యలను నగరంలో కూడా అమలు చేయాలని రాచకొండ కమీషనర్ జి.సుధీర్ బాబు అన్నారు. శాంతి భద్రత ల్లో కొత్త సూత్రాలకూ, నేర నియంత్రణ చేయడానికి జరిగిన శిక్షణ కోసం అంతర్జాతీయ విజిటర్ లీడర్‌షిప్ కార్యక్రమంలో ఎల్బీనగర్ డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ ఎర్రోజు సుధాకర్ పాల్గొనగా, ఆయనను సోమవారం కమీషనరేట్ కార్యాలయంలో సుధీర్ బాబు అభినందించారు. అమెరికా యునైటెడ్ స్టేట్‌బ్యూరో ఆఫ్ ఎడ్యుకేషనల్ ఎండ్ కల్చరల్ అఫైర్స్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ విజిటర్ లీడర్‌షిప్ కార్యక్రమంలో దేశ దేశాల్లో శాంతి భద్రతలతో పాటు దేశాంతర నేరాల నియంత్రణకై చేపట్ట వలసిన వివిధ చర్యల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో నేర్చుకున్న నూతన అంశాలను రాచకొండ పరిధిలో కూడా నేరాలను అరికట్టేందుకు ఉపయోగించాలని కమీషనర్ అభిప్రాయపడ్డారు.

## తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వాకథాన్



కెబిఆర్ వద్ద వాక్‌లో పాల్గొన్న ఉద్యోగులు

**హైదరాబాద్, ఆగస్టు 5,ప్రభాతవార్త:**

ఆగస్టు 1నుంచి 7వరకు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా నగ రంలోని కెబిఆర్ పార్కు వద్ద వాకథాన్ నిర్వహించారు. దీనికి 100మందికిపైగాఉద్యోగులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తల్లిపాలు ఇవ్వడం ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. తల్లికి పాలివ్వడం ప్రాముఖ్యతను తెలియజేయడం ,తల్లులకు ఈవిష యంపై అవగాహన కల్పించడమే ఈవాకథాన్ ముఖ్య లక్ష్యమని ఫెర్నాండేజ్ ఫౌండేషన్ హెడ్ డాక్టర్ ప్రమోద్ జి అన్నారు. శివువుల ఆరోగ్యానికి, తల్లుల సాధికారతకు తల్లిపాలు కీలకమ ని, అన్ని విధాలుగా తల్లులకు మద్దతిచ్చే ,ప్రోత్సహించే వాతా వరణాన్ని సృష్టించడం మనకర్తవ్యమని అన్నారు. ఈసం వత్సరం థీమ్ 'క్లోజింగ్ ది గ్యాప్ బ్రెస్ట్ ఫీడింగ్ సపోర్ట్ ఫర్ అల్ "అనే థీమ్ తో ఈకార్యక్రమం చేపట్టారు. ఉదయం 6గంటలకు ప్రారంభమైన ఈవాకథాన్‌లో ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వాటర్ లైన్ పనులకు శంకుస్థాపన



వాటర్ లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న కాలేరు వెంకటేష్, ఉమారమేష్

**హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** కాచిగూడ డివిజన్‌లో ఒక కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న స్ట్రోమ్ వాట ర్ లైన్ పనులకు సోమవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ కన్న ఉమారమేష్‌యాదవ్ శంకుస్థా పన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులో ఉంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అధికారులు ఈఈ పేరి రాజు, ఏఈ విశ్వతేజ, డివిజన్ అధ్యక్షుడు భీష్మదేవ్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## బిల్డర్‌ని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

**మూసాపేట్, ఆగస్టు 5, ప్రభాతవార్త**

బిల్డర్‌ని బెదిరించిన ఓ వ్యక్తిపై కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీలో నివసించే ఉప్పల ఉమాశంకర్ అనే బిల్డర్‌కి ఓ దిన పత్రికలో విలేకరిగా పనిచేసే క్రిష్ణ భవనంలోని పెంట్ హౌజ్‌ని తనకు సగం ధరకు ఇస్తే అధికారులతోపాటు ఇతరుల నుంచి వచ్చే ఏవిధమైన సమ స్యలను అయినా తాను చూస్తానని బిల్డర్‌కి చెప్పాడు. ప్లాట్‌ని సగం ధరకే రిజిస్ట్రేషన్ చేయాలని కోరడంతో పా టు మున్సిపల్ అధికారులకు తన బిల్డింగ్‌ని కూల్చివే యాలని చెబుతూ కృష్ణ తనను అనేక ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా క్రిష్ణ నుంచి తనకు ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే బిల్డర్‌కి ఎ లాంటి సహాయం చేయకపోగా ప్లాట్ తనకు సగం ధరకే రిజిస్ట్రేషన్ చేయాలని బిల్డర్‌ని బెదిరించిన క్రిష్ణపై కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అర్ధరాత్రి ట్యాంక్‌బండ్‌పై కారు బీభత్సవం

**-ఎయిర్‌బ్యాగ్‌లు ఓపెన్ కావడంతో ప్రాణాలతో బయటపడ్డ మైనం**

**చిక్కడపల్లి, ఆగస్టు 5ప్రభాతవార్త:** ఆదివారం అర్ధరాత్రి నగరంలోని ట్యాంక్‌బం డ్‌పై అతివేగంతో ఓ కారు బీభత్సం సృష్టించింది. మైనర్లు కారు నడుపుతూ డివైడర్ ను ఢీకొట్టారు. కాగా ప్రమాద ఘటన జరిగిన సమయం లో అదృష్టా వశాత్తు కారులో ఎయిర్‌బ్యాగ్‌లు వెంటనే ఓపెన్ కావడంతో వారంతా ప్రాణాల తో సురక్షితంగా బయటపడగలిగారు. ప్రమాద సమయంలో కారులో ఐదు గురు మైనర్లు ఉన్నట్లు సమాచారం. ట్యాంక్‌బండ్ పరిసరా ల్లో పలు చోట్ల ప్రమాదాలు చేయడంతో స్థానికులు వారిని వెంబడించారు. ఈ క్రమంలో భయంతో వేగంగా కారును వెళ్తు ఐమాక్స్ థియేటర్ వైపు వెంబడించి ఆపడా నికి ప్రయత్నించారు. వారు మళ్లీ రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టారు. దీంతో కారు ఆగిపోయింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. కారును సీజ్ చేసిన పోలీసులు వారిపై ర్యాష్, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసినందుకు కేసులు నమోదు చేసి మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. పాత బస్తీ ప్రాంతానికి చెందిన నలుగురు మైనర్లు తెల్లవారు జామున లంగర్‌హౌజ్ నుంచి మండి తిన దానికి వెళ్తుండ గా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.

## రాజేంద్రనగర్‌లో రెడీమిక్స్ లారీ భీభత్సం

**అత్తాపూర్ ఆగస్టు5,ప్రభాతవార్త :** రెడీమిక్స్ లారీ భీభ త్సం సృష్టించిన సంఘటన రాజేంద్రనగర్‌లో చోటుచేసు కుంది.స్థానికులు వివరాల ప్రకారం.... రాజేంద్రనగర్ సర్కి ల్ పరిధిలోని డైరీ ఫార్మ్ నుంచి రాజేంద్రనగర్ వెళ్లే పాత వెటర్నరీ కళశాల వద్ద అతివేగంగా అదుపు తప్పి డివైడర్‌పై రెడీ మిక్స్ లారీ దూసుకుపోయింది.దీంతో డివైడర్‌పై ఉన్న చెట్లు ధ్వంసం అవ్వడమే కాకుండా విద్యుత్ స్తంభం నెలకొ రిగింది.పెద్ద ప్రమాదం జరగపోవడంతో అంత ఊపిరి పీల్చుకున్నారు.దీనికి కారణం డ్రైవర్ నిర్లక్ష్యమే నిద్రమత్తు లో అతివేగంగా నడపాడమే కారణమని అనుమానం వ్య క్తం చేశారు.స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకొని లారీ తొలిగించారు.

## మోసం ఒకటే..దఫాలుగా దోపిడీ

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఒక్కసారి డబ్బు లు పంపిన బాధితుడి ఫోన్ నెంబర్‌ను బ్లాక్ చేసి, అంది నంత వరకూ డబ్బు దోచుకుని పత్తా లేకుండా పోతారు సైబర్ నేరగాళ్లు. అటువంటిది ఒక బాధితుడి నుంచి రెండు దఫాల్లో రూ.11.20లక్షలు దోచేసి మూడో సారి దోపిడీకి యత్నించారు. నగరానికి చెందిన వ్యాపారి(31) కి ట్రాయ్ పేరుతో ఫోన్ చేసి అతడి నెంబరును బ్లాక్ చేస్తున్నట్లు చెప్పిన సైబర్ దొంగలు, అతడి పేరుతో మరో నెంబర్ ఉన్నట్లు వెల్లడించారు. ఈ నెంబరుతో అతడిపై ముంబై క్రైమ్ స్టేషన్‌లో వేదింపు కేసు నమోద యినట్లు చెప్పారు. దాంతో బాధితుడు, తనకు వేరే నెంబరు లేదని, తనది ముంబై కూడా కాదని చెప్పాడు. అనంతరం అతడికి స్కైప్ ద్వారా ముంబై క్రైమ్ బ్రాంచ్ పేరుతో నకిలీ వీడియో కాల్ చేసిన సైబర్ దొంగలు, బాధితుడికి ప్రముఖ వ్యాపార వేత్త నరేశ్ గోయల్ కేసు తో సంబంధాలున్నాయని, అతడిపై అరెస్ట్ వారెంట్ యూరీ అయినట్లు చెప్పగా,బాధితుడు మరింత ఆందోళన కు గురయ్యాడు.ఈ సంగతి తన కుటుంబీకులకు చెప్పవ ద్దనీ, జాతీయ రహస్య చట్ట ప్రకారం వారు కూడా అరెస్ట్ అయ్యే అవకాశం ఉందని చెప్పారు. అతడు నిర్దోషని నమ్మితే తన ఖాతాలో ఉన్న నగదుని క్లారిఫికే షన్‌కై తమకు బదిలీ చేయాలని, ఇన్స్‌పెక్షన్‌కై అతడి బ్యాంక్ ఖాతాలు సుప్రీంకోర్టుకు సమర్పిస్తామని మభ్యపె ట్టడంతో, రూ.5.70లక్షలు ఒక సారి, రెండు రోజులు అనం తరం 5.50లక్షలు మరోసారి రెండు దఫాలుగా నగదు బదిలీ చేశాడు. మరిన్ని రోజులు గడిచాకా, సైబర్ దొంగ లు మరో రూ.2లక్షలు పంపమని బెదిరించగా, బాధితు డికి అనుమానం రావడంతో నగర సైబర్ క్రైమ్ పోలీ సులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇటువంటి కేసుల్లో పోగొట్టుకున్న డబ్బు 24గంటలు గోల్డెన్ అవర్ దాటితే రికవర్ అవ్వదని పేర్కొన్నారు. నిరంతరం చర్చ ల్లోకి వచ్చే సైబర్ నేరాల గురించి ప్రజలందరూ తెలుసు కోవాలని సూచించారు.

## ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ఆహ్వానం అందజేత

**కంటోన్మెంట్,ఆగస్టు5 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని కస్తూర్బాగాంధీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ఈ నెల 17న జరగనున్న వేడుకలకు హాజ రు కావాలని సోమవారం కళాశాల కార్యదర్శి పి.చక్రవర్తి, కోశాధికారి ఎన్.వినేయ్‌కుమార్, ఎం.రవిశంకర్‌లు సోమ వారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్‌ను కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు.

# 21న 'భారత్ బంద్'ను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

**సైఫాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌ల వర్గీకరణలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఈ నెల 21వ తేదీన దేశ వ్యాప్తంగా జరగనున్న 'భారత్ బంద్'ను విజయ వంతం చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చా రు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా స మావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లలో క్రిమిలేయర్‌ను అమలు చేయాలని కుట్రలతో ఈ తీర్పు వెనుక మొత్తం రిజర్వేషన్‌లను రద్దు చేసే సామాజిక కుట్ర దాగిఉంద న్నారు. పార్లమెంట్, రాష్ట్రపతి అమోదం లేకుండా ఉద్దేశపూర్వ కంగా ఆర్టికల్ 341కు వ్యతిరేకంగా, ఆర్టికల్ 14, 15, 16లను వక్రికరిస్తూ ఈ కేసులో తీర్పు వచ్చిందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వాలకు లేని అధికారాలను, సుప్రీంకోర్టుకు లేని అధికారాన్ని ఉపయోగించుకుని ఈ తీర్పును కాంగ్రెస్ పార్టీ సహ కారంతో నరేంద్రమోదీ తీర్పు చెప్పించారని ఆయన విమర్శిం చారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ బెంచ్ ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక తీర్పును దేశంలోని యావత్ ఎస్సీ, ఎస్టీలు వ్యతిరేకిస్తున్నారని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21న భారత్ బంద్‌కు పిలుపునిచ్చారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ వి.ఎల్.రాజు, రాష్ట్ర అధ్యక్షుడు జెఎన్ రావు, జాతీయ ఉపాధ్యక్షుడు జోన్నలగడ్డ భాస్కరరావు తది తరులు పాల్గొన్నారు.

## జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీవర్గీకరణ అమలు చేయాలి



ప్రసంగిస్తున్న విశ్రాంత ఐఆర్‌టిఎస్ అధికారి అప్పికట్ల భరత్‌భూషణ్,

**చిక్కడపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీవర్గీకరణను రాష్ట్రంలో జనాభా నిష్పత్తి ప్రకారం అమలు చేయాలని బంధ్ సొసైటీ, మాదిగ మేధావుల ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమా వేశం డిమాండ్ చేసింది. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బంధ్‌సొసైటీ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి అధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో విశ్రాంత ఐఆర్‌టి ఎస్ అధికారి అప్పికట్ల భరత్‌భూషణ్, మాదిగ మేధావుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, ఫోరం ప్రధాన కార్యదర్శి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నతానియేలు, బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, బహుజ న జ్ఞాన ప్రసారభ నుంచి నల్లబాబు, ఎమ్మార్పీఎస్ నేత గండి కృష్ణ, బహుజన రాజానయధికా సమితి ప్రతినిధి వశపాక నర్సింగ్, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం నుంచి జి.యాద య్య, సోషల్ జస్టిస్ ఫోరం నుంచి గ్యార శ్రీనివాస్, బంద్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎర్ర దేవదానం, అరుంధతీయ బంధు సేవా మండలి గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు దానగల్ల పవన్‌కుమార్, డిఎం.అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఎస్సీవర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై సమావేశం చర్చించింది. పల్లెల వీరస్వామి మాట్లాడుతూ సుప్రీంకో ర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. భరత్‌భూషణ్ మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలలో ఉమ్మడి రిజర్వేషన్‌ల వర్గీకరణ కోసం ఎంతో మంది మాదిగలు ప్రాణాలు అర్పించి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన చరిత్ర ఉందన్నారు. డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా దేశ చరిత్రలో ఒక చారిత్రాత్మకమైనటువంటి తీర్పుగా సమావేశం భావిస్తుందన్నారు. ప్రొఫెసర్ నతానియేలు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఎస్సీవర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించి మాది గలకు న్యాయం చేస్తామని చెప్పటాన్ని అభినందిస్తున్నామన్నారు.

## బీసీలకు అన్యాయం జరుగుతోంది : రామచందర్‌యాదవ్

**-హాలోబీసీ.. చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ**



చలో ఢిల్లీ పోస్టర్‌ను అవిష్కరిస్తున్న బీసీ ఐక్య వేదిక నాయకులు బేరి రామచందర్‌యాదవ్, కిరణ్‌కుమార్ తదితరులు

**శేరిలింగంపల్లి,ఆగస్టు 5 ప్రభాతవార్త**

రిజర్వేషన్లలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై గళమెత్త టానికి ఈనెల 7వ తేదిన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ కిరణ్‌కు మార్, బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామ చందర్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెం ట్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలతో కలిసి హలో బీసీ, చలో ఢిల్లీ పోస్టర్‌ను అవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఓబీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తూ తక్షణమే బీజేపీ ప్రభుత్వం కుల గణన చేపట్టి, బీసీలకు రాజ్యాధికారంలో జరుగుతున్న అన్యాయాలకు అడ్డుకట్ట వేయా లని, బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్‌యాదవ్ మాట్లాడు తూ.. దేశంలో బీసీలకు దామాషా పద్ధతిలో స్థానిక సంస్థల ఎన్ని కల్లో సీట్లు కెటాయించాలని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు 52శాతం కల్పించాలని అన్నారు. ప్రైవేటు సెక్టార్లలో కూడా బీసీ రిజర్వేషన్లను అమలు పరచాలని కోరారు. దేశవ్యాప్తంగా ఓబీసీ ఫెలోఫిప్లను పెంచాలని డిమాండ్ చేశారు.ఈనెల 7వ తేదిన ఢిల్లీ లోని జంతర్ మంతర్,మండల్ దివాస్, మండల్ కమిషన్‌లో ఉన్న అన్ని సిఫార్సులను అమలు చేయాలనే సంకల్పంతో ఏర్పా టు చేసిన హలో బీసీ,చల్ ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సం ఘాల నాయకులు, రాకేశ్ దత్త పద్మశాలి, ప్రవీణ్ కురుమ, శివ యాదవ్, రాజుగౌడ్, వెంకట్ ముదిరాజ్, కృష్ణ వడ్డెర, చాకలి కు మార్, అశోక్ మున్నూర్ కాపు, మంగలి వెంకటేశ్, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో యువకుడి మృతి

**సైదాబాద్. ఆగస్టు 5 ప్రభాతవార్త:** ఎక్సైజ్ పోలీసులను చూసి తప్పించుకునే క్రమంలో ఓ యువకుడు ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కిందపడి గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స మృతి చెందాడు. పోలీసుల వల్లే మృతి చెందాడంటూ అతని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. పోలీసుల కథనం ప్రకారం వివరా లు ఇలా ఉన్నాయి. సింగరేణి కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ ఖలీం పాషా(28) శనివారం మధ్యాహ్నం సింగరేణి కాలనీ వాంబే గృహా ల వద్ద సిగరెట్ తాగుతున్నాడు. ఇదే సమయంలో అక్కడకు మల క్‌పేట ఎక్సైజ్ పోలీసులు చేరుకున్నారు. అయితే ఎక్సైజ్ పోలీసు లను చూసిన ఖలీం పాషా వెంటనే అక్కడ నుంచి పరుగెత్తాడు. పరుగెత్తుతున్న ఖలీం పాషాను ఎక్సైజ్ పోలీసులు వెంబడించడం తో వారి నుంచి తప్పించుకోవడానికి పక్కనే ఉన్న బిల్డింగ్ నాలగవ అంతస్తు పైకి ఎక్కాడు. పోలీసులు అతన్ని వెంబడించడంతో పైపులు పట్టుకుని బిల్డింగ్ దిగడానికి ప్రయత్నిస్తూ ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుఝామున మృతి చెందాడు. దీంతో ఖలీం పాషా కుటుంబ సభ్యులు చంపా పేట మెయిన్ రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. పోలీసు ల వల్లే ఖలీం పాషా మృతి చెందాడని ఆరోపిస్తూ తమకు న్యా యం చేయాలంటూ నినాదాలు చేశారు. దీంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జాం ఏర్పడింది. సైదాబాద్ పోలీసులు అక్కడకు చేరుకుని ధర్నా చేస్తున్న వారికి సర్దిచెప్పి ఖలీం మృతిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**-స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**అత్తాపూర్ ఆగస్టు 5,ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప, లక్ష్మీగూడలలో కమిషనర్ రవి కుమార్,స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మొక్కలు నాటారు.అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించి ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాబోయే తరాలకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్ర మం మొదలు పట్టిందని ఆగస్టు 9వ తేది వరకు సాగే ఈ కార్యక్ర మాల్లో అధికారులు,స్థానిక నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ కూడా ఇంటి పరిసరాల శుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల భారినపడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మధుసూధన్,డిఈ ఎస్‌డబ్ల్యుఎంఎస్ శ్రీనివాస్, ఎస్ఎస్, ఎస్ఎఫ్ఎలు,ఎఈ ఎంటమాలజీ,డిపిఓ రాధారాణి, సిఓఎస్, ఆర్‌పిఎస్,యుబిడి మేనేజర్ రఘునాథ్ రెడ్డి,వెట్ ఆఫీసర్ శ్రీకాం త్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలకు సత్వరమే పరిష్కారం

**-డిసి రవి కుమార్**



అత్తాపూర్ ఆగస్టు5,ప్రభాతవార్త : ప్రజావాణి సమస్యలను సత్వ రమే పరిష్కరించే దిశగా పని చేస్తామని డిసి రవి కుమార్ పేర్కొ న్నారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో వివిధ సమస్యలను దరఖా స్తులను డిసి రవి కుమార్ స్వీకరించారు.ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ.... ప్రతి సమస్యను దశల వారీగా పరిష్కరిస్తున్నా మని సర్కిల్ పరిధిలో ఎవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసు కురావాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ప్రజావాణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## డిక్లరేషన్‌కు అనుగుణంగా నిధులు కేటాయించాలి

**మెహిదీపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు చేవెళ్ల బహిరంగ సభలో దళితులకు ప్రకటించిన ఎస్సీ డిక్లరేషన్‌కు అనుగు ణంగా నిధులను కెటాయించాలని కోరుతూ సోమవారం జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్, బిజెపి దళిత మోర్చ గోల్కొండ జిల్లా అధ్యక్షులు రాంజేందర్ కుమార్ డిగాన్ ఆధ్వర్యంలో ఆసీఫ్‌నగర్ తహశీల్దార్ జ్యోతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోయిని దర్శన్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు దళితులకు అనేక హామీలిచ్చి ఓట్లను దండుకుందని గుర్తు చేశారు. బడ్జెట్‌లో హామీలకు అనుగుణం గా నిధులను కెటాయించకుండ మొండి చేయి చూపిందని విమర్శించారు. డిక్లరేషన్‌లో ప్రధానంగా అంబేద్కర్ అభయ హస్తం, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి రుణాలు, సంక్షేమ వసతి గృహాల పున:నిర్మాణాలకు ఎలాంటి నిధులను కెటా యించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు.





## పంచాయతీ ఎన్నికల్లో ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డిసిపి అవగాహన

**సిసి కెమెరాల నఘా డ్రగ్స్ గంజాయి నిరోధించే చర్యలు**

**నేరాలు కొత్త చట్టాల గురించి అవగాహన కార్యక్రమం**

**మొయినాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త** వచ్చే పంచాయతీ ఎన్నికల్లో గ్రా మాల్లోని యవతీయువకులు, ముఖ్య నాయకులు, మహిళలు, మహిళా నాయకులు తీసుకోవాల్సి న జాగ్రత్తలను గురించి రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ వివరించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి గూడ గ్రామం లో సమావేశానికి హాజరైన డిసిపి శ్రీనివాస్ వచ్చే పంచాయతీ ఎన్నికల్లో చేయవలసిన పనులు గురించి క్లప్తంగా వివరించారు. గ్రామాల్లోసిసి కెమెరాల ప్రాముఖ్యత గురించి ఎక్కడ ఇరుపార్టీలో ఏ సమస్య తలెత్తిన సిసి కెమెరా నిఘా కంపల్సరీ ఉండాలని ఎప్పటికప్పుడు పోలీసులకు కంటికి రెప్పలా గ్రామాల్లో ఏం జరుగుతుందో వీక్షిస్తారని ఎక్కడ చీమచిట్టు కుమన్న క్షణాల్లో పోలీసులు సంఘటన స్థలంలో వాలి పోవడానికి సిసి కెమెరాలు పనిచేస్తాయని ఆయన అన్నారు. అదే విధంగా గ్రామాల్లో ఉన్నటువంటి యువకులు కమిటీలు ఎలాంటి వర్గ పోరులు పెట్టు కోకుండా నిజాయితీగా ఎన్నికల్లో పోటీ చేయాలని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా గుర్తుతెలియని వ్యకులుగాని లేదా యువకుల ఎవరైనా డ్రగ్స్ లేదా గంజాయి లాంటి చర్యలకు పాల్పడకుండా వాటిని ఎలా నిరోధించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు సంబంధిత నేరాల గురించి క్లుప్తంగా వివరించి కొత్త క్రిమినల్ చట్టాలను కూడా గ్రామస్తులకు ఆయన తెలియజేశారు. ఈ కార ్యక్రమంలో చేవెళ్ల ఏసిపి మొయినాబాద్ సిఐ పవన్ కుమార్‌రెడ్డి ఎస్సై నరసింహారావు పంచాయతీ కార్యదర్శి మాజీ సర్పంచ్ ఎంపిటిసి మాజీ ఎంపిపి గ్రామపెద్దలు తదితరులు కలిసి గ్రామంలో మొక్కలు నాటారు.

## రాబోయే రోజుల్లో ఎమ్మార్పీఎస్‌కు అనుకూలంగా పనిచేస్తా



రవికుమార్‌ను సన్మానిస్తున్న గ్రామస్థులు

**కొత్తూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** మందకృష్ణ మాదిగ, ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఎమ్మార్పీఎస్ షాద్‌నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు పెంటనోళ్ల రవికుమార్ మాదిగ ప్రత్యేక అభినందనలు తెలిఎపారు. కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో గ్రామ పెద్దలు ఎమ్మార్పీఎస్ షాద్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జీ రవికుమార్‌ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ ఆదేశాలకు అనుకూలంగా తనతో పాటు మాదిగల ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నందుకు గ్రామ పెద్దలు రవికుమార్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ....ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేసినందుకు ఎంతో గౌరవపడుతున్నాని ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కూడా ఎమ్మార్పీఎస్ మాదిగల కోసం తను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సన్మానం చేసిన వారిలో బిచ్చనాయక్, సతీష్‌గుప్తా, శంకర్‌నాయక్, మెడికల్ రవి, ఆంజనేయులు, యాదయ్య, మెకానిక్ యాదయ్య,ఏర్పుల రాములు,గ్రామస్థులు ఉన్నారు.

## ప్రజలతో కలిసి పోరాటం చేద్దాం.. వారికి అండగా ఉందాం..

**దుద్యాల శ్రీనివాస్, బూర్కుంట సతీష్**



**శంషాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త** ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలపై పోరాటం చేద్దామని శంషాబాద్ మండలం మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ బోర్కుంట సతీష్ అన్నారు. సోమవారం శంషాబాద్ మండలంలోని కవ్వగూడ చౌదరిగూడ సుల్తాన్‌పల్లి గ్రామాల్లో శంషాబాద్ మండలం బిఆర్ ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ మోహన్‌రావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సతీష్ శ్రీనివాస్ కార్యకర్తల నుద్దేశం చి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధా నాలపై ప్రజలమధ్య ఉంటూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మరో నాలుగేళ్లపాటు ఆలు పేరుగని పోరాటం చేస్తే రాబోయే కాలంలో టిఆర్ ఎస్‌పార్టీ దే అధికారం అని అన్నారు. నాయకులు కార్యకర్తలు అధైర్య పడకుండా పార్టీని పటిష్టం చేయడం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తే స్థానిక సంస్థల్లో తగిన గుర్తింపు లభిస్తుందని వారు సూచిం చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొనమొల్ల శ్రీనివాస్ మల్కారం పాక్స్ డైరెక్టర్ బాలరాజ్ వెంకటేష్ వార్డు మెంబర్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**కొండపాక, ఆగస్టు 5, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల కేంద్రంలో సోమవారం కార్తిక మాసం మొదటి సోమవారం సందర్భంగా మండల ఆర్యవైశ్య మహిళా విభాగం, అర్యవైశ్యం సంఘం ఉమ్మడి మండలం వాసవీ క్లబ్ అధ్వర్యంలో శ్రావణ సోమవారం రోజున గ్రామీణ వికాస్ బ్యాంకు వద్ద 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అర్యవైశ్య సంఘం సభ్యులు, అర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**శివ్వంపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

శివ్వంపేట మండలం గూడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బేగరి నర్సయ్య తల్లి మరణించినందున నర్సాపూర్ ఎమ్మెల్యే సునితారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు యాదాగౌడ్, యాసిన్, మోజం, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



గుండ్లపోచంపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు

## గుండ్లపోచంపల్లిలో స్వచ్ఛదనం పచ్చదనం

**మేడ్చల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో స్వచ్ఛదనం పచ్చ దనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో శ్రమదానం నిర్వహించి పిచ్చి మొక్కలను తొలగించారు. అదే విదంగా తడిచెత్త పొడిచెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ స్వామి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యూత్, వార్డు కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబివిపి ఆధ్వర్యంలో రాస్తారోకో



**శంషాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త** అచల భారతీయ విద్యాపరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం శంషాబాద్ పట్టణంలోని జాతీయ రహదారిపై ఆందోళన చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మహార్యాలీ నిర్వహించారు. స్టేట్ జాయింట్ సెక్రటరీ పృధ్వీ తేజ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 7000 వేల కోట్లు స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ మహేష్ మణికంఠ ప్రదీప్ అచల్ చరణ్ భారత్ శివపవన్ తిరుపతి అచల్ మనీష్ సాయి పవన్ విజయ్ దినేష్ చందు వినయ్ మెగాన ప్రీతి అనుష భార్గవ్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ నూతన కమిటీ ఎన్నిక



**శంషాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త** శంషాబాద్ శాఖ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడిగా గౌతవివేకానంద గుప్తను ఎన్నుకున్నారు. విహెచ్పి జిల్లా కార్యదర్శి రాజు జల్లా కోశాధికారి కర్రే నరసింమ సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా ఈదుల నరసింహగౌడ్ రాజు కార్యదర్శిగా సురేష్ చారి సహ కార్యదర్శులుగా బాబురమేష్ రాజమాజ నేయులు ఎన్నికయ్యారు. బజరంగదళ్ సంయోజక్‌గా ఆంజనేయులు యాదవ్ సత్సంగ్ ప్రముఖ చింతల రామకృష్ణ గుప్తా నియమితులైయ్యారు.

## నాటుసారా, గంజాయి నిర్మూలనపై అవగాహన



నాటుసారా నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సిఐ

**కడ్తాల్,ఆగస్టు 05 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మైసిగండి గ్రామ పంచాయతీ మైసిగండి దేవాలయం దగ్గరలో తెలంగాణ ప్రభుత్వం నాటుసారా మీద గుడుంబా మీద కఠినంగా వ్యవహరించాలని తీసుకున్న నిర్ణయాన్ని ఎక్సైజ్ సిఐ బద్యానాథ్ చౌహాన్, అధికారులు నాటుసారాయి, గంజాయి, మత్తుకు బానిసైతే భవిష్యత్తు అంధకారం అవుతుంది. అందువలన గంజాయి లాంటి మత్తు పదార్థాలను స్కూల్ పిల్లలైనా కాలేజీ పిల్లలైనా ఎక్కడైనా ఎవరైనా చాక్లెట్ రూపంలో గాని ఏ ఇతర రూపాల్లో ఇస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని తీసుకోరాదని తల్లిదండ్రులు పిల్లల్ని ఎప్పటికి అప్పుడు ఇలాంటివి తీసుకోరాదని చెప్పాలి. స్కూళ్లో, కాలేజీలలో ఇంటికి వచ్చిన తర్వాత పిల్లలు అలవాట్లను గమనించాలి. మైసిగండి టెంపుల్ పరిధిలో ఎన్నోరకాల ఫంక్షన్ హాల్‌లో చిన్న చిన్న షాపులు ఎక్కడైనా నాటుసారాయి గంజాయి లాంటి పదార్థాలు గాని నిల్వ ఉంచిన అమ్మిన సేవించిన వాళ్లపై కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటిసి దశరథ్‌నాయక్, మాజీ ఎంపిపి కమ్లిమొత్యానాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, గ్రామ ప్రజలు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో పచ్చదనం.. స్వచ్ఛదనం



**కేశంపేట, ఆగస్టు 05 ప్రభాతవార్త :** ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మొక్కలు నాటాలని చెత్తాచెదారం ఇంటి బయట పరిసరాల్లో పడేయారదని గ్రామాల్లోని పారిశుధ్య సిబ్బందికి తడిపొడి చెత్తను వేరువేరుగా అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కేశంపేట మండల ప్రత్యేక అధికారి రాజారత్నం రవిచంద్రకుమార్ రెడ్డి మెడికల్ ఆధికారి నికిత పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన విఠల్‌నాయక్

## ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన విఠల్‌నాయక్

**తాండూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** జన హృదయ నేత స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్‌నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ మార్కెట్ చైర్మన్ విఠల్‌నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## వెల్జాల్ గ్రామంలో స్వచ్ఛదనం- పచ్చదనం

**తలకొండపల్లి,ఆగస్టు 5, ప్రభాతవార్త :** వెల్జాల్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామసభ్య జరిగింది. ఈ గ్రామ సభకు ప్రత్యేక అదికారి శ్రీఎస్ రఘు అధ్యక్షతన జరిగింది. గ్రామ పంచాయతీ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ జడ్పిటిసి కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్ గ్రామ కార్యదర్శి శరత్ మాజీ ఎంపిటిసి అంబాజీ మాజీ ఉపర్సంచ్ అజీజ్ నాయకులు నరేందర్ గౌడ్ యాదయ్య వెంకట్ రెడ్డి ఆరిఫ్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## తలకొంపల్లిలోని అన్ని గ్రామ పంచాయతీలలో..

**తలకొండపల్లి,ఆగస్టు 5, ప్రభాతవార్త :** తలకొంపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛదనంపచ్చదనం కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. మరియు ర్యాలీనిర్వహించి ఆయా గ్రామాల్లోని సమస్యలు గుర్తించి సానిటేషన్ పనులు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి గ్రామ పంచాయతీలో మండల స్పెషల్ ఆఫీసర్ ముత్యాలు ఏడి సెరికల్చర్ శ్రీకాంత్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యం పంచాయతీ కార్యదర్శి ప్రజా ప్రతినిధులు యువకుల పాల్గొనా న్నరు.

## పొజిషన్లో ఉన్న రైతులకు పట్టాపాస్‌బుక్కులు ఇవ్వాలి



**తలకొండపల్లి,ఆగస్టు 5, ప్రభాతవార్త :**

చౌదర్‌పల్లి గ్రామంలో పొజిషన్లో ఉన్న రైతులకు పట్టాపాస్‌బుక్కులు ఇవ్వాలని అదేవిధంగా ఖానాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ అసైన్డ్ భూమిని బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. అనంతరం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రంగారెడ్డిజిల్లా కార్యదర్శి కామ్రేడ్ కాడిగళ్ల భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఖానాపూర్ గ్రామ శివారులో సర్వ నెం.



16,18,20లలో 24 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ అసైన్డ్ భూమిని చట్టానికి విరుద్ధంగా అదే గ్రామానికిచెందిన కొంతమంది ధనిక రైతులు సాగులో లేకున్నా అక్రమంగా కోర్టునుంచి డిగ్రీ పొంది ఆర్ఓఆర్ రికార్డులో పేర్లునమోదు చేసుకోవడం జరిగింది. ధరణి పోర్టల్‌లో నిషేధిత లిస్టులో నమోదు చేయకుండా ఆన్‌లైన్‌లో ప్రభుత్వ అసైన్డ్ భూమిని పట్టాభూమిగ మార్చిడి చేసుకుని అట్టి రైతులు కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారాలు అమ్ముకున్నారని గ్రామంలో భూమిలేని నిరుపేదలకు దక్కాల్సి న భూమిని అధికారులు చట్టానికి విరుద్ధంగా అక్రమంగా పట్టాలు చేశారని అందువల్ల వెంటనే అట్టి భూమిని ట్లాక్ లిస్టులో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంఠ సిపిఎం పార్టీ ఆమనగల్ ఏరియా కన్వీనర్ కానుగుల వెంకటయ్య సిపిఎం పార్టీ తలకొండపల్లి మండల కార్యదర్శి గుమ్మడి కురుమయ్య పార్టీ మండల నాయకులు పిప్పళ్ల శివశంకర్ జల్లెల పెంటయ్య తొగరి పోచయ్య తదితరులు పాల్గొనా న్నరు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు : ఎమ్మెల్యే

**చిన్నశంకరంపేట, ఆగస్టు 5,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. సోమవాం చిన్నశంకరంపేటలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీకి ప్రత్యేక భవనం నిర్మించా లని, అంగన్‌వాడీల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భవనానికి నిధులు కేటాయించేలా కృషి చేస్తానని హమినిచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట మాజీ పట్టణ సర్పంచి రాజిరెడ్డి, జీవన్, మోహన్ నాయక్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో పచ్చదనంతో స్వచ్ఛదనం

**నర్సాపూర్ రూరల్, ఆగస్టు 5,ప్రభాతవార్త:** మొక్కలతో పచ్చదనం నిండి ఉంటే స్వచ్ఛదనం ఉట్టిపడుతుందని రెడ్డిపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచి అశోక్ గౌడ్ అన్నారు. సోమవారం రెడ్డిపల్లిలో పచ్చదనం,స్వచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో నీటి సమస్యలుతీర్చడానికి సొంత డబ్బులతో సింగిల్ ఫేజ్ స్టాటర్ డబ్బాలు,ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వాష్ రూమ్స్, నీటి సమస్యలను తీర్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ ప్రసాద్‌గౌడ్, మహేష్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, చంద్రశేఖర్, వినోద్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

**చిన్నశంకరంపేట, ఆగస్టు 5,ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధి సూరారంలో సోమవారం జరిగింది. ఎస్ఐ నారాయణగౌడ్ కథనం ప్రకారం..గ్రామానికి చెందిన మహ్మద్ రహిమ్(36) కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సంవ త్సరం క్రితం ఫరిహాతో వివాహం జరుగగా వారికి ఒక కుమారుడు ఉన్నాడు. ఆరు నెలలుగా ఆర్థిక ఇబ్బందులతో బాదపడుతూ ఉండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం భార్య ఆసుపత్రికి వెళ్లగా ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య పరిహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



అవుశాపూర్, అంకుశాపూర్, మాదారం గ్రామాలను మేడ్చల్ జిల్లాలోనే కొనసాగించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఆయా గ్రామాలకు చెందిన అఖిలపక్ష నాయకులు

## గ్రామాలను మేడ్చల్ జిల్లాలోనే కొనసాగించాలి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 5, ప్రభాత వార్త:** మండలంలోని అవుశాపూర్, అంకుశాపూర్, మాదారం గ్రామాలను యాదాద్రీ జిల్లాలో కలుపొద్దని ప్రస్తుతం ఉన్నట్లు మేడ్చల్ జిల్లాలోనే కొనసాగించాలని కోరుతూ అఖిలపక్ష పార్టీల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులతో పాటు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. తమ గ్రామాలను ఘట్‌కేసర్ మండలంలోని



తమ మూడు గ్రామాలను యాదాద్రీ జిల్లాలో కలుపొద్దని కోరుతూ అఖిల వక్ష పార్టీలకు చెందిన నాయకులు స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ఉంచాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి నివాసానికి వెళ్లి అఖిల పక్ష నాయకులు, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఆయా గ్రామాల నాయకుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇదే మండలంలో గ్రామాలు ఉండే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్‌ను ఆయన నివాసంలో కలిసి తమ గ్రామాలను యాదాద్రీ జిల్లాలో కలుపొద్దని విజ్ఞాపన పత్రం అందజేసినట్లు తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని ఆయన నివాసంలో నాయకులు కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ గ్రామాలను మేడ్చల్ జిల్లాలోనే ఉంచాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్ రెడ్డి, షేక్ సల్మాన్ ఖాన్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, డొంకెని బిక్షపతి గౌడ్, కె. గోపాల్ రెడ్డి, ఏలుసాని అయిలయ్య యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు, మాజీ ఎంపీటీసీ కె. శోభారాణి, నాయకులు ఏలిమినేటి శ్రీనివాస్ రెడ్డి, కె. దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో యువతి అదృశ్యం

**ఘట్‌కేసర్, ఆగష్టు 5, ప్రభాతవార్త:** ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఓ యువతీ అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ గాంధీనగర్‌కు చెందిన మంతపూర్ నరసింహ కూతురు ఉమారాణి (19) గత కొంత కాలంగా ఘట్‌కేసర్‌లోని కృష్ణక్లాత్‌స్టోర్‌లో పనిచేస్తున్నది. ఈక్రమంలో ఈనెల 3న ఇంట్లో కుటుంబసభ్యులు అందరూ రాత్రి భోజనం చేసి పడుకున్నారు. ఉదయం లేచి చూసేసరికి ఉమారాణి కనిపించకపోవడంతో ఆమె కోసం అంతటా వెతికినా ఆచూకి లభించలేదు. దీంతో ఉమారాణి తల్లి అనిత ఆదివారం ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఉమారాణి బయటకు వెళ్లినప్పుడు నీలిరంగు డ్రెస్ ధరించి ఉందని, ఈమేరకు యువతీ మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు.

## ఘట్‌కేసర్‌లో స్వచ్ఛదనం-పచ్చదనం ప్రారంభం



ఘట్‌కేసర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సీడీఎంఏ అదనపు సంచాలకులు, ప్రత్యేకాధికారి, చైర్‌పర్సన్, కమీషనర్, కౌన్సిలర్లు, సిబ్బంది, విద్యార్థులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో సోమవారం ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛధనం-పచ్ఛధనం కార్యక్రమాన్ని సీడీఎంఏ అదనపు సంచాలకులు జాన్‌శాంసన్ విచ్చేసి ప్రారంభించారు. మున్సిపల్ ప్రత్యేకాధికారి ప్రశాంత్, చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ ఎండి.సాబేర్‌ఆలీలతో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. బస్‌టెర్మినల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా, ఎదులాబాద్‌రోడ్డు మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. కొండాపూర్ విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల, శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు, ఎస్‌హెచ్‌జీ సంఘ సభ్యులు, సిబ్బందితో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు స్వచ్ఛధనం-పచ్ఛధనం కార ్యక్రమంలో భాగంగా మొదటి రోజు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ జరిపారు. అన్ని వార్డుల్లో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు స్వచ్ఛధనం-పచ్ఛధనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సీడీఎంఏ అదనపు సంచాలకులు జాన్ శాంసన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం పాటించాలని, తడిపొడి చెత్తను వేరే చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా దోమల నివారణపై అవగాహన కల్పించాలని రోడ్లకు ఇరువైపులా దుకాణ దారులు చెత్తబుట్టలు వినియోగించేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, కడుపొల్ల మల్లేశ్, షేక్‌జహంగీర్, కుతాడి రవీందర్, మేనేజర్ వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పర్యావరణ ఇంజనీర్, వార్డు అధికారులు, ఆర్‌పీలు, ఆశావర్కర్లు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, సిబ్బంది, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**పెద్దశంకరంపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:** సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం నారాయణఖేడ్‌లోని క్యాంపు కార్యాలయంలో పెద్దశంకరంపేట మండలానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనేక సౌకర్యాలను కల్పిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయిని మధు, సీనియర్ నాయకులు నారాగౌడ్, మాజీ ఎంపీపీ బాసాడ రాజు, కుంట్ల రాములు, రఘుపతిరెడ్డి, రాంచందర్, అశోక్, గోవింద్‌రావు, పున్నయ్య తదితరులు ఉన్నారు.